## త్రిపుర సుందరి అవతారంలో

# అమ్మవారు





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 6:–** మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మ వారిని గ్రామ పెద్దలు అమ్మవారిని ప్రతిరోజు దర్శనం చేసుకుంటున్నారు ఈరోజు అమ్మవారు లలిత త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆదివారం పీటల మీద ఎనిమిది మంది దంపతులు కూర్చున్న వారందరికీ ఆలయ కమిటీ వైపు నుండి దంపతులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో కర్త బంటు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గంటా సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచి జొన్నలగడ్డ శ్రీనివాస్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకట్ రెడ్డిలు మాట్లాడుతూ యాద్గారుపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి గుడి నిర్మాణం చేసుకొని 24 సంవత్సరాల నుండి అమ్మవారి దేవి శరన్న నవరాత్రులు ఘనంగా నిర్వహించుకుంటున్నారన్నారు. శ్రీ కనకదుర్గ అమ్మవారు విధివిధానంగా శ్రీ మహాకాళి శ్రీ మహాలక్ష్మి శ్రీ మహా సరస్వతి త్రిమూర్త్యాత్మిక శ్రీ దుర్గాదేవి 9 రోజులపాటు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు జరుపుకుంటూ ముందుకు కొనసాగుతున్నారన్నారు. గత 24 సంవత్సరాల నుండి అమ్మవారి దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ ఉన్నదన్నారు. గ్రామ ప్రజలందరూ మనసా వాచా కర్మణా శ్రీ దుర్గా దేవిని సేవించి తరించాల్సిందిగా కోరుచున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి దండా ప్రభాకర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి బంటు విజయ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి సైదిరెడ్డి చేకూరి కోటేశ్వరరావు వసుకుల గోపి నగేష్ సురేష్, ఈరోజు పీటల మీద కూర్చున్న దంపతులు బంటు రామచంద్ర దంపతులు చందన బోయిన రమేష్ దంపతులు, గెండెల ఆంజనేయులు దంపతులు, మందడి అర్జున్రెడ్డి దంపతులు, వర్ధ లింగయ్య దంపతులు, శీలం దయాకర్ దంపతులు, కన్నేకంటి నరసింహచారి దంపతులు దుండిగాల శివ మెండే మందిర్ ఊరుకొండ రవి నక్క అఖిల్ పాల్గొన్నారు

# సీఎం గద్దె దిగే వరకు పోరాటం









# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

07 అక్టోబర్,2024 సోమవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు కోసం ప్రజా

# ఉద్యమాలు చేపట్టాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సుధాకర్ రెడ్డి




**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 6:–**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, దాని కోసం గ్రామ స్థాయిలో ప్రజా ఉద్యమాలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మిర్యాలగూడలోని గణేష్ నగర్, ప్రకాష్ నగర్, రవీంద్ర నగర్, శాఖల మహా సభలలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దే దింపేందుకు ప్రజా ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రజల సంపదను కార్పొరేట్ లకు దోచిపెడుతున్నాడని ఆరోపించారు. మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీల పట్ల ప్రజల ఆదరణ చూపుతున్నారని ఇటీవల శ్రీలంక ఎన్నికల్లో అది రుజువైందన్నారు. ప్రపంచ మానవాళికి కమ్యూనిస్టు సిద్ధాంతమే మార్గదర్శకమని చెప్పారు. గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని కోరారు. ప్రజా ఉద్యమాల ద్వారానే పార్టీ బలోపేతమవుతుందని ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు పని చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. గత మూడు సంవత్సరాలుగా చేసిన ప్రజా ఉద్యమాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించారు. అనంతరం నూతన గణేష్ నగర్ కార్యదర్శిగా లింగయ్య, ప్రకాష్ నగర్ కార్యదర్శిగా నిరంజన్, రవీంద్ర నగర్ కార్యదర్శిగా కోటయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, బావండ్ల పాండు, ఆయూబ్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు దేశిరం నాయక్, సాంబనాయక్, ముడవత్ రాము, జగన్ నాయక్ పాల్గొన్నారు.

# సన్మార్గంలో నడిపేందుకు



## దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం







**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 06** పురపాలక కేంద్రంలో శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 33వ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగో రోజు అమ్మవారికి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు కార్యక్రమాలలో మార్కండేయ స్వామి దేవాలయం చైర్మన్ సీతా సత్యనారాయణ, దుర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుత్తికొండ మురళి%శ్రీ%, దుర్గా ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు భోగ స్వామి, సీత వెంకటేష్, గౌరవ సభ్యులు భోగ చంద్రశేఖర్, సూరపల్లి ధనంజయ, దోర్నాల మధుసూదన్, పొట్టబత్తిని బాల నరసింహ, బేతి మధుసూదన్, కొండ శ్రీనివాస్, కమిటీ ఉపాధ్యక్షులు కేమ నరసింహ, గుండు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దోర్నాల భావన ఋషి, కోశాధికారి పొట్ట బత్తిని సురేష్ కుమార్, సహాయ కార్యదర్శి లు వేముల శ్రీనివాస్,కుడికాల రాజ్ కుమార్,సహాయ కోశాధికారి ఎర్వ విగ్నేష్, సభ్యులు సూరపల్లి సుధాకర్, బిల్లా రాము, కేమ విష్ణు, రవ్వ నవీన్ ,గుర్రం వెంకటేష్ ,కర్నాటి గణేష్, అంబటి సాయినాథ్, నిఖిల్, తదితరులు ఉన్నారు.

### స్కాలర్షిప్, ఫీ రీయింబర్స్మెంట్ విడుదల చేయకుంటే

# సీఎం గద్దె దిగే వరకు పోరాటం

- ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు సైదానాయక్




**మిర్యాలగూడ నవభూమి అక్టోబర్ 6:-** స్కాలర్ షిప్, ఫీ రీయింబర్స్మెంట్ కోసం సిఎం గద్దె దింపేవరకు పోరాటం చేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సైదానాయక్ అన్నారు. ఆదివారం జరిగిన ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న పేద విద్యార్థులు పై చదువులు చదువుకోవాలంటే అవకాశాలు లేకపోవడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వంలో బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8 వేల కోట్లు విడుదల చేయకపోవడం నూతన ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తున్నదనడానికి నిదర్శనమన్నారు. ప్రైవేట్ కాలేజీ యాజమాన్యం ఇప్పటికీ లక్షలాది రూపాయలు వడ్డీకి తీసుకొని వచ్చి పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు పేద విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా కూడా పేద వర్గాలకు చెందిన ఎస్టీ, ఎస్సీ బీసీ మైనార్టీ విద్యార్థులు చదువుతున్న హాస్టల్ లో పౌష్టికాహారం అందించకుండా అరకుర వసతులతో ప్రభుత్వాలు హాస్టల్లో నడుపుతున్నారన్నారు హాస్టల్ విద్యార్థులకు మెస్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వాలు పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారన్నారు. దేశంలో ఖైదీలకు 80 రూపాయలతో మంచి భోజనం అందిస్తూ నేటి బాలలే రేపటి పౌరులు దేశ భవిష్యత్తు నాలుగు గోడల మధ్య ఉన్న తరగతి గదిలో నిర్మించబడ్డదని చెబుతున్న ప్రభుత్వాలు హాస్టల్ విద్యార్థులకు 33, 36, 50 రూపాయలతో భోజనం అందించడం బాధాకరమన్నారు. తక్షణమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బకాయిలో ఉన్న స్కాలర్షిప్ మెస్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్, ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి న్యూమాన్ ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న, దామచర్ల, వేములపల్లి, మిర్యాలగూడ మండల కార్యదర్శులు వీరన్న, సంపత్, మనీ, సిపాయినాయక్ పాల్గొన్నారు

# పొదుపు తెచ్చిన పండగ

**చౌటుప్పల్, -నవభూమి:** చేనేత కార్మికులు పండగ పూట పస్తులుండకుండా నేతన్నకు చేయూత పథకంలో పొదుపు చేసుకున్న డబ్బును బ్యాంకుల నుంచి విడుదల చేయనున్నారు. ఈ పథకం లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వ వాటా బకాయిలను ఉమ్మడి నల్గొండ జిల్లాకు చేనేత, జౌళిశాఖ ద్వారా నెల క్రితం ప్రభుత్వం విడుదల చేసింది. జిల్లా సహాయ సంచాలకులు బ్యాంకులకు వెళ్లి పొదుపు ఖాతాల లెక్కలన్నీ సరి చూసి చేనేత కార్మికుల రికరింగ్ డిపాజిట్ ఖాతా-2ల్లో ప్రభుత్వ వాటా డబ్బును జమ చేశారు. ఒకటి, రెండు రోజుల్లో నిధుల విడుదలకు ఉత్తర్వులు విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. 'నేతన్నకు చేయూత' పథకంలో 36 నెలల పాటు బ్యాంకుల్లో పొదుపు చేసుకున్న ఒక్కో చేనేత కుటుంబానికి రూ.2,80,400, వడ్డీ కూడా అందనున్నాయి. చేతినిండా పని లేక, నేసిన వస్త్రాలు అమ్మకాలు జరుగక ఇబ్బందులు పడుతున్న చేనేత కుటుంబాలకు ఈ డబ్బుతో కొంత వెసులుబాటు లభించనుంది. ఆర్థికంగా వెసులుబాటు కల్పించే ఈ పథకాన్ని కొనసాగిస్తారా? అని చేనేత కార్మికులు ఎదురు చూస్తున్నారు. కొత్తగా రికరింగ్ డిపాజిట్ ఖాతాలు తెరిపించాలని ప్రభుత్వం ఉత్తర్వులు రాలేదని అధికారులు సమాధానమిస్తున్నారు. ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించాలని చేనేత కార్మికులు కోరుతున్నారు. ఆర్థిక భరోసా కల్పించే చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించాలని, వారిలో పొదుపు అలవాటును ప్రోత్సహించాలని భారాస ప్రభుత్వం నేతన్నకు చేయూత పథకాన్ని మూడేళ్ల కాలపరిమితితో భూదాన్ పోచంపల్లిలో 2017 జూన్ 24న ప్రారంభించింది. 2000 మే నెలలో పూర్తయింది. కరోనా రావడంతో మూడు నెలల ముందుగానే డబ్బు చేతికిచ్చారు. ఏడాది పాటు ఈ పథకాన్ని పునరుద్ధరించలేదు. చేనేత కార్మికులు విన్నవించుకోవడంతో అప్పటి ప్రభుత్వం రెండో విడత 2021 జూలైలో ఈ పథకాన్ని ప్రారంభించారు. గడువు పూర్తి కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పది నెలల పాటు నిలిచిపోయిన ఖాతా-2 లలో ప్రభుత్వ వాటా డిపాజిట్లను ఒకే సారి జమ చేసింది. 2024 ఆగస్టు నెలతో ఈ పథకం మూడేళ్ల కాలపరిమితి ముగిసింది. దీంతో రికరింగ్ ఖాతా-1, 2లు రద్దు చేసి వడ్డీతో సహా డబ్బును చేనేత కార్మికుల చేతికివ్వనున్నారు. కొనసాగించాలని కోరాం జి. బాలయ్య, 'ఆప్కో' మాజీ డైరక్టర్, భువనగిరి పొదుపు పథకాన్ని కొనసాగించాలని ముఖ్యమంత్రిని కోరాం. గత ప్రభుత్వం జియోట్యాగ్ నిబంధన విధించడం వల్ల చేనేత కార్మికులందరూ ఈ పథకాన్ని వినియోగించుకోలేక పోయారు. పొదుపు డబ్బు మగ్గం నేసే కార్మికుడికి రూ.1200, అనుబంధ కార్మికులకు రూ.800, రూ.600 అనే పరిమితి ఉండేది. దీనిని సవరించాలి. చేనేత కార్మికుల పొదుపునకు రెట్టింపు డబ్బును ప్రభుత్వం జమ చేస్తే చేనేత కుటుంబాల ఆర్థిక అవసరాలకు ఉపయోగపడుతుంది.



# యాగ్గడి వెంకటేశ్వర్లుకు పదవి విరమణ సన్మానం

## టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు



**పెన్‌పహాడ్, అక్టోబర్ 6 (నవభూమి)** ద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని, శేష జీవితం ఆనందంగా గడపాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన ప్రధానోపాధ్యాయులు యాగ్గడి వెంకటేశ్వర్లు పదవీ విరమణ సన్మాన సభ నేలమర్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 సవంత్సరాల విధినిర్వహణలో అంకితభావంతో పని చేసి మునగాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేలమరిలో పదవీ విరమణ చెయ్యడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి వెంకన్న,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపిన బిట్టు నాగేశ్వరరావు ధర్మపత్ని స్వాతి

**పెన్‌పహాడ్ అక్టోబర్ 6 :( నవభూమి)** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కనకదుర్గ దేవాలయంలో శరన్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు 4వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా ప్రత్యేక అలంకరణలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు కార్యక్రమంలో భాగంగా ధూపహాడ్ గ్రామములో దుర్గ భవాని ఆలయంలో దుర్గా భవాని ఉత్సవ విగ్రహానికి అర్చకులు, వేద పండితులు దువ్వేది శాస్త్రి దేవాలయ నిర్మాణ కర్త మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ధర్మపత్ని స్వాతి ప్రత్యేక పూజలు జరిపి అమ్మవారికి కుంకుమార్చన జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కీత సరోజనమ్మ, చెరుకుపల్లి ధనలక్ష్మి, సావిత్రమ్మ, మారం జ్యోతి, గోకని రాంబాయమ్మ, మల్లెపల్లి లింగమ్మ, రామినేని పుష్పమ్మ, ఎరకలి అన్నపూర్ణ, గోపగాని విజయలక్ష్మి, పబ్బతి శ్రీదేవి, నిమ్మల పావని, బిట్టు ధనమ్మ, మల్లేపల్లి సరోజినమ్మ, మసనం పద్మ, నాగమ్మ, పిన్నమనేని విజయలక్ష్మి, కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు..



# సన్మార్గంలో నడిపేందుకు



**చౌటుప్పల్, –నవభూమి:** మానవ జన్మ గొప్పతనాన్ని వివరించి ప్రజల్ని సన్మార్గంలో నడిపేందుకు, సత్కర్మలు నిర్వహించేలా ప్రోత్సహించేందుకు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలో శ్రీ శివరామ దీక్షిత అచలగురు సంప్రదాయక రాజయోగ ఆశ్రమాన్ని 2003లో స్థాపించారు. 21 ఏళ్లుగా ఆశ్రమ అధిపతులు 'సుజ్ఞాన వివేకానంద' వర్కాల సత్యనారాయణ, 'శ్రీగురు కరుణానంద' బోగ మాధవులు ఆధ్వర్యంలో నాటి, నేటి తరాన్ని ఆకట్టుకునేలా కుల, మత భేదం లేకుండా ఈ ఆశ్రమంలో జ్ఞాన బోధ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రతి సమస్యకు పరిష్కారంగా భగవద్గీత ఎలా ఉపయోగపడుతుందో వివరిస్తున్నారు. ఆనందంగా ఉండాలంటే ఆరోగ్యంగా ఉండాలని, దాని కోసం నిత్యం యోగ, ప్రాణాయామ సాధన చేయిస్తున్నారు. పౌర్ణమి రోజున సత్సంగం, గురు పాదుకాపూజ నిర్వహించడంతో పాటు హాజరైనవారందికీ భోజనం పెడుతున్నారు. ఏటా వార్షిక ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.సత్యనారాయణ రచించిన ఆధ్యాత్మిక గ్రంథాలు ఆశ్రమంలో బోధనాంశాల సారం...దేవుడు ఎక్కడో లేడు. దయగల హృదయంలో కొలువై ఉన్నాడు. జీవుల పట్ల దయతో మెలగాలి.సదాచారం, సత్ప్రవర్తన, గాయత్రి మహా మంత్రజపం, ఈశ్వరోపాసన, సత్సంగాత్యం, సత్య సహవాసం, సజ్జన సేవతో తేజస్సు, ఆత్మశక్తి కలుగుతాయి.శీలం, సదాచారంతో జీవించాలి. వాటితో హృదయం శుద్ధి అవుతుంది.అన్ని జీవులలోకెల్లా మానవ జన్మ ఉత్తమమైంది. సార్థకం చేసుకునేందుకు, ఆదర్శప్రాయమైన జీవితానికి గురువు అవసరం.తల్లి తొలి, విద్య నేర్పినవారు రెండో గురువు. జీవిత పరమార్థాన్ని తెలిపి, జ్ఞానజ్యోతిని వెలిగించే సద్గురువును ఆశ్రయించాలి.జగత్తు అంటే భూమి, ఆకాశం, గాలి, అగ్ని, నీరు. మానవుడిలోనూ ఈ పంచభూతాలున్నాయి. ఈ పంచభూతాల అధిష్ఠాన దేవతలే ఆత్మ, పరమాత్మ.ప్రతి స్త్రీ తన జాతిని గౌరవించే విధంగా తమ సంతానాన్ని పెంచాలి.బోధన ప్రణాళిక ఇలా...సోమ, మంగళవారాలు: ప్రాణాయామం, యోగ సాధన గురు, శుక్ర, శని, ఆదివారాలు: వివిధ అంశాలపై సత్సంగం ప్రతి పౌర్ణమి రోజు: గురు పాదుకాపూజ, అన్నప్రసాదం వితరణ ప్రతి ఏడాది: ఆశ్రమ వార్షికోత్సవం, సత్కారం భగవద్గీత విని ప్రభావితులవుతున్నారు..'సుజ్ఞాన వివేకానంద' వర్కాల సత్యనారాయణ నా గురువులు తిరువీధుల బాపనయ్య, కొండోజు బ్రహ్మానంద. వారి బోధనలను గ్రామ ప్రజలకు వివరించేందుకు ఆశ్రమాన్ని నెలకొల్పాం. గత నలభై ఏళ్లుగా భగవద్గీత ప్రబోధం చేస్తున్నా. సత్సంగంలో భాగవతం, గరుడ పురాణం సైతం వివరిస్తున్నాం. ప్రజలకు అర్థమయ్యేలా విజ్ఞాన రాజయోగ సారామృతం, గురు బోధామృతం, దైవ ప్రార్థన, భగవద్గీత సారామృతం, నిత్య ప్రకాశిక రచించి పంపిణీ చేస్తున్నాం. 180 మంది శిష్యులుగా చేరారు.చేసే కర్మలోనే భగవంతుడు శ్రీగురు కరుణానంద బోగ మాధవులు నిష్కామకర్మ చేయాలని, అహంకారం ఉండకూడదని, చేతనైనంత ధర్మం చేయాలని, ఇతరులకు కష్టం కల్గించకూడదని, జ్ఞానం పెంపొందించుకోవాలని, మనం చేసే కర్మలోనే భగవంతుడున్నాడని ఆశ్రమంలో నిత్యం సత్సంగంలో బోధిస్తున్నాం. ఆరోగ్యం కోసం యోగా, ప్రాణాయామం చేయిస్తున్నాం. నాకు వంద మందికి పైగా శిష్యులుగా మారారు. సన్మార్గంలో నడుస్తూ మిగితా వారిని ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నాం. ప్రజలు ధర్మ మార్గంలో నడిస్తేనే మానవ జీవితానికి సార్థకత.



# వైద్య సేవలు మెరుగయ్యేనా!

**భువనగిరి –నవభూమి:** జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు జాతీయ వైద్య మండలి అనుమతి ఇచ్చింది. తాత్కాలికంగా భువనగిరి శివారులోని పాత కలెక్టరేట్ భవనాన్ని వైద్యకళాశాలగా ప్రారంభించనున్నారు.ఈ విద్యా సంవత్సరంలో 50 సీట్లతో తరగతులు ప్రారంభకానున్నాయి. కళాశాల అనుబంధంగా భువనగిరి జిల్లా కేంద్రాసుపత్రి స్థాయిని వైద్యకళాశాల ఆసుపత్రిగా మార్చారు. రానున్న రోజుల్లో అత్యుత్తమ వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రాసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా వైద్య విధాన పరిషత్తులో ఉండేది. జిల్లాలో వైద్య కళాశాలకు ప్రాథమిక అనుమతులు రావడంతో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్(డీఎంఈ) పరిధిలోకి మార్చి వైద్యకళాశాల ఆసుపత్రిగా చేశారు.స్పెషాలిటీ చికిత్సల కోసం..జిల్లాలో ఏడున్నర లక్షల జనాభా ఉంది. జిల్లాలో ఎయిమ్స్ ఆసుపత్రి, ప్రస్తుతం ఉన్న జిల్లా కేంద్రాసుపత్రి మూడు సీహెచ్‌సీ ఆసుపత్రులు, 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యసేవలు అందుతున్నాయి. ముఖ్యంగా పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలలో నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలకు బోధనాసుపత్రి ప్రధానం కానుంది. ఇక్కడ స్పెషాలిటీ చికిత్సల కోసం రానున్నారు.ఎన్ఎంసీ నిబంధనల మేరకు వైద్యకళాశాలకు అనుబంధంగా ఉండే ఆసుపత్రిలో 220 పడకలు ఉండాలి. ఆ మేరకు పడకల సామర్థ్యం పెంపుచేసి వైద్యాధికారులు ఎన్ఎంసీకి నివేదికను అందజేశారు. అదనపు పడకల కోసం, బోధనాసుపత్రికి కావాల్సిన విభాగాలకు, చికిత్సలకు అవసమయ్యే వార్డులు, కావాల్సిన డిపార్టుమెంట్లు, వైద్యసేవలు, ఐసీయూ వార్డులను ఏర్పాట్లు చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి వైశాల్యం ఏ మాత్రం సరిపోదు.బోధనాసుపత్రిలో 17 విభాగాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఆయా విభాగాలకు అధిపతులు, సహాయ ఆచార్యులు ఉన్నారు. 59 మంది క్లినికల్ సిబ్బంది ఉన్నారు. గైనిక్, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్‌తో పాటు, ఇతర కీలక విభాగాలు అనుభవం ఉన్న వైద్యులు ఉన్నారు. క్లినికల్, నాన్‌క్లినికల్ సిబ్బందిని పొరుగు సేవల కింద నియమించారు.ఓపీ, ఇన్‌పేషెంట్ సేవలు, గైనిక్, చిన్నపిల్లల వార్డుల్లో, అత్యవసర సేవల విభాగంలో అనుభవం గల వైద్యులు ఉంటారు. అందువల్ల మెరుగైన వైద్యసేవలు అందే అవకాశం ఉంటుంది.కళాశాల అనుబంధంగా ఆసుపత్రి ఉండటంతో కళాశాల ప్రిన్సిపల్, ఆసుపత్రి సూపరింటెండెంట్ నిత్య పర్యవేక్షణలో కొనసాగనుండటం వల్ల సేవల్లో జాప్యం, విధుల్లో నిర్లక్ష్యం లేకుండా కొనసాగుతుంది.



## నవరాత్రి ఉత్సవాలలో సతీసమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 6:**–మిర్యాలగూడ పట్టణంలోనీ అశోక్ నగర్ నందు దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో ఆదివారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సతీమణి బత్తుల మాధవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పి.శరత్, బిఎల్ఆర్ బ్రదర్స్, కర్నాటి లక్ష్మీనారాయణ, భవాని పాల్గొన్నారు.

## దసరా కానుకగా డిఏ, పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

### బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథనాయక్

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 6:**–ప్రజాపాలన ప్రభుత్వంలో దసరా కానుకగా ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావల్సిన డిఏ బకాయిలు ఐదు, పెండింగ్ లో ఉన్న మెడికల్, వార్షిక ఇంక్రిమెంట్, ఇతర పెండింగ్ బిల్లులు అన్నింటినీ ప్రభుత్వం మంజూరు చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథనాయక్ కోరారు. ఆదివారం మిర్యాలగూడలో అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సంఘ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగులను చిన్నచూపు చూసిందని వారికి రావల్సిన డిఏ, ఇతర బకాయిలు పెండింగ్ లో పెట్టిందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంపై ఉద్యోగులు చాలా ఆశలు పెట్టుకున్నారని రానున్న దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని బకాయి డిఏలు, ఇతర పెండింగ్ బిల్లులు మంజూరు చేసి ఉద్యోగుల పక్షపాత ప్రభుత్వంగా పేరు గడించాలని ఆకాంక్షించారు. ఈ విషయమై సీఎం ఒకటి, రెండు రోజుల్లో కేబినెట్ లో చర్చించి ప్రకటించాలని కోరారు. ఆర్థిక పరిస్థితి ప్రభుత్వానికి సహకరించని విధంగా వున్న విషయం తెలిసిన ఉద్యోగులు రెండున్నర ఏండ్లుగా ఓపిక పడుతున్న నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్నీ సమస్యలు పరిస్కరిస్తున్న సీఎం ఉద్యోగుల విషయంలోనూ సానుకూల దృక్పథంతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, పెంపుదల విషయమై ప్రభుత్వం నుంచి ప్రకటన వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు రమేష్, శ్రీను, వెంకన్న, మోతీలాల్, లాలు, మక్ల, సైద, జంలా లున్నారు.



# దడ పుట్టిస్తున్న 'డీజే'



**భూదానపోచంపల్లి–నవభూమి:** ఆధునిక పట్టణాలు శబ్ధ కాలుష్య కేంద్రాలుగా మారుతున్నాయి. శబ్ధ తీవ్రతను కొలవడానికి డెసిబుల్ (డీబీ) అనే ప్రమాణాలను వినియోగిస్తారు. నివాస ప్రాంతాల్లో సాధారణంగా 50 డీబీల శబ్ధస్థాయి ఉంటుంది. ఐక్యరాజ్యసమితి నిర్వచనం ప్రకారం.. 65 డెసిబుల్స్ శబ్ధస్థాయి దాటితే శబ్ధ కాలుష్యానికి దారిస్తుంది. శబ్ధ తీవ్రత 85 డెసిబుల్స్ దాటితే హానికారక ప్రతికూల ప్రభావాన్ని చూపుతూ శబ్ధ కాలుష్యానికి కారణమవుతోంది. దీర్ఘకాలంపాటు శబ్ధ కాలుష్యం ప్రాంతాల్లో జీవించిన మానవులు, జంతువులు వినికిడి వ్యవస్థలు, సాధారణారోగ్యంపై తీవ్ర ప్రమాదకర ప్రభావాన్ని చూపుతోంది. పెళ్లిల్లు, జాతరలు, పూజలు, శుభ, అశుభ సామాజిక, మతపరమైన కార్యక్రమాల్లో అధిక శబ్ధాలను వెదజల్లే డీజే మోతలతో మానవ, జంతు ఆరోగ్యాలపై సత్వరమే దుష్ప్రభావం కలుగుతోంది. డీ.ఏ మోతలను భరించలేక వెంటనే కుప్పకూలిపోయి ప్రాణాలను కోల్పోయిన సందర్భాలను అనేకంగా చూస్తున్నాం.గర్భిణులపై తీవ్ర ప్రభావం శబ్ధ కాలుష్యం గర్భిణులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల వెల్లడించింది. గర్భదారణ తర్వాత 15 నుంచి 60 రోజులు వ్యవధిలో పిండంలో అంతర్గత అవయవాలు, కేంద్రనాడీ వ్యవస్థ ఏర్పడతాయి. ఇలాంటి సమయాల్లో గర్భిణులు 55 డెసిబుల్స్ కంటే ఎక్కువగా శబ్ధాన్ని వింటే అంతర్గత అవయవాల ఏర్పాటు, కేంద్ర నాడీ వ్యవస్థలో లోపాలు తలెత్తే అవకాశం ఉంది. తల్లి ఎక్కువ శబ్ధ కాలుష్యానికి గురైతే తల్లి రక్తనాళాలు సంకోచించి పిండానికి రక్త ప్రసరణ తగ్గుతుంది. పిండం ఎదుగుదల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ గర్భిణులు 55 డెసిబుల్స్ కంటే అధికంగా శబ్ధం ఉండే ప్రదేశాలకు వెళ్లకూడదని వైద్యులు సూచిస్తున్నారు. ప్రస్తుతం వివిధ ఊరేగింపుల్లో వాడుతున్న డీజేలు 100 డెసిబుల్స్ కంటే ఎక్కువ శబ్ధాన్ని సృష్టిస్తున్నాయి. ఈ డీజే శబ్ధాల వల్ల కొంతమంది గుండెపోటుకు గురై మృతి చెందిన సందర్భాలూ లేకపోలేదు.డీజేలపై .. పట్టింపు లేదు డీజేలు, లౌడ్ స్పీకర్లపై నిషేదం ఉన్నా అమలు చేయడంలో అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. వీటిని ఎక్కువగా పెళ్లిళ్లు, సామూహిక ఉత్సవాలు, వినాయకచవితి, బతుకమ్మ సంబరాలు, దసరా ఉత్సవాలు, దుర్గామాత ఉత్సవాల్లో ఎక్కువగా వాడుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లోని నాయకుల నుంచి ఒత్తిళ్లు రావడంతో పోలీసులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇక చందాలతో నిర్వహించే సామూహిక కార్యక్రమాలకు డీజేలకు, టపాసులకు ఎక్కువ ఖర్చు పెడుతుండటం ఆందోళన కలిగించే అంశం. ప్రధాన రోడ్లపై అధిక శబ్ధాన్నిచ్చే టపాసులు కాల్చడం పరిపాటిగా మారింది. అనుమతులు లేకున్నా పల్లె నుంచి పట్నం దాకా అన్నిచోట్ల డీజేలు, టపాసుల వాడకం పెరుగుతోంది. వీటిని నియంత్రించలేక పోలీసులు చేతులెత్తేస్తున్నారని సామాన్య ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.మితిమీరిన శబ్ధ కాలుష్యం ప్రాణాలకు ప్రమాదం అధిక శబ్ధాలను వెదజల్లే డీజే మోతలతో మానవ, జంతుఆరోగ్యాలపై సత్వరమే దుష్ప్రభావం కలుగుతుంది. డీజే శబ్ధాలకు గుండె పోటుకు, చెవి పో టుకు గురయ్యే ప్రమాదం ఉంది. గుండె వేగంగా కొట్టుకోవడంతోపాటు మెదడుపై తీవ్ర ప్రభావం చూపడం, స్ట్రోక్‌లు, మానసిక కల్లోలం, , భయం, ఆందోళనలు కలుగుతాయి. అనేక రకాల అనారోగ్యాలకు దారి తీస్తుంది. కేవలం మానవులకే కాదుడీజే మోతలు వన్య ప్రాణులు, సాధు జంతువులుకూడా తీవ్ర అనారోగ్యానికి కారణం అవుతాయి. డీజేలపై నిషేదం విధించి అధిక శబ్ధాలను అరికట్టాల్సిన అవసరం ఉంది.కె గోవర్ధనరెడ్డి, ప్రముఖ వైద్య నిపుణులు డీజే వినియోగంపై నిషేదం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ వినియోగంపై నిషేదం విధిస్తూ సీపీ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీచేశారు.డీజేల నుంచి అధిక డెసిబుల్స్‌తో ఉత్పన్నమయ్యే శబ్ధాల కారణంగా అనేక ప్రమాదాలు ఉండడంతోపా టు చిన్న పిల్లలు, వృద్ధులకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు కలుగుతాయి. గుండె సంబంధ వ్యాధులు ప్రబలే వీలుంది. డీజే సౌండ్లు, యాంపిఫ్లయర్స్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేదించాం. ఉత్తర్వులు అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా ఉంటుంది.

# జిల్లా సరిహద్దుల్లో నిరంతర నిఘా

**సూర్యాపేట –నవభూమి:** గంజాయి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, చెక్‌పోస్టుల వద్ద నిరంతరం నిఘా కొనసాగుతుందని మల్టీ జోన్–2 ఐజీపీ సత్యనారాయణ తెలిపారు.సూర్యాపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిబ్బంది ఎవరైనా అక్రమార్కులతో చేతులు కలిపితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి సరఫరా, వినియోగం, ఇసుక రవాణా, పీడీఎస్ బియ్యం, జూదం, వంటివి సామాజిక రుగ్మతలని వీటిపై ఎప్పటికప్పుడు నిరంతరం నిఘా ఉంటుందని పేర్కొన్నారు. ఆంధ్రా–తెలంగాణ చెక్‌పోస్టులను పరిశీలించి బలోపేతం చేస్తామని చెప్పారు. సరిహద్దుల నుంచి జిల్లాలోకి అక్రమ రవాణా సాగకుండా సిబ్బంది కఠినంగా వ్యవహరించాలన్నారు. మల్టీ–2 పరిధిలో 22 ప్రాంతాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, నారాయణపేట, జోగులాంబ గద్వాల, కర్ణాటక, రాయచూరు శివారు వద్ద చెక్‌పోస్టులు నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం జిల్లాలో కేసుల వివరాలు, సిబ్బంది పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.'ఇతర రాష్ట్రాల ధాన్యానికి ప్రవేశం లేదు' కోదాడ గ్రామీణం: వానాకాలం సీజన్‌లో ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా వచ్చే ధాన్యానికి రాష్ట్రంలోకి అనుమతులు లేవని మల్టీ జోన్–2 ఐజీపీ సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని నల్లబండగూడెం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. అక్రమ రవాణాలను అరికట్టేందుకు మల్టీ జోన్–2 పరిధిలోని 22 చెక్‌పోస్టులను బలోపేతం చేసినట్లు తెలిపారు. ఇసుక, గంజాయి రవాణాకు శాశ్వతంగా చెక్ పెడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రధాన చెక్‌పోస్టుగా ఉన్న గుర్తింపు పొందిన నల్లబండగూడెం వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పలు రికార్డులతో పాటు వాహనాలను తనిఖీ చేశారు. ఏఎస్పీ నాగేశ్వరరావు, సీఐ రజితారెడ్డి, ఎస్సై అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.



# శ్రీసాయిదత్త ఆశ్రమంలో శ్రీచండీహోమం



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 6:–**దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా మిర్యాలగూడ రైల్వే కాలనీ సాయి దత్త ఆశ్రమంలో ఆదివారం శ్రీ చండీ హోమం నిర్వహించారు. తితిదే వేద పండితులు పీసపాటి లక్ష్మీ గణపతి శాస్త్రి ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, మట్టయ్య, సోమన్న, జానకి రాముడు, జగన్నాధ రావు, సత్యనారాయణ, చంద్రకళ పద్మ భాగ్యలక్ష్మి శారద కళ్యాణి భవాని పాల్గొన్నారు

# ధాన్యం కుప్పల్లో నుండి వడ్లచోరి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 06** భూదాన్ పోచంపల్లి పురపాలక పరిధిలోని ముక్తాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలో రైతులు తెచ్చిన ధాన్యం కుప్పంలో నుండి గుర్తు తెలియని వ్యక్తులుఅర్ధరాత్రి పూట వడ్లను చోరీ చేస్తున్నారు. గ్రామానికి చెందిన బండారు బాల్రెడ్డి, బండారు జంగారెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చి కుప్పగా పోసి పాలిథిన్ కవర్లు కప్పి ఇంటికి వెళ్ళగా తెల్లారి వచ్చి చూసేసరికి సుమారు 30 వేల రూపాయల విలువ గల ఓట్లను దొంగలు చోరీ చేసినట్లు వారు తెలియజేశారు. గత సుజన్లో కూడా మండలంలో ఇదే మాదిరిగా పలు గ్రామాలలో వడ్ల కుప్పల్లో నుండి దొంగలు వడ్లను ఎత్తుకుపోతున్నారని రైతులు ఆందోళన గురవుతున్నారు .ఇలాంటి దొంగతనాలు కాకుండా పోలీస్ శాఖ వారు తగిన నిఘ పెట్టి దొంగలను అరికట్టాలని వారు కోరారు .ఆరుకాలం పండించిన పంటను అమ్ముకుందామని ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొస్తే చోరికి గురవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా

**నల్గొండ –నవభూమి:** నల్గొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు చంద్రగిరి విల్లాస్ కాలనీకి వెళ్లే దారి వద్ద శనివారం అర్ధరాత్రి సమయంలో ప్రైవేట్ ట్రావెల్స్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సుమారు 15 నుంచి 20 మంది వరకు తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను స్థానిక జనరల్ ఆసుపత్రికి తరలించారు. 9 నెలల గర్భిణి హేమశ్రీకి నొప్పులు రావడంతో వైద్యులు చికిత్స ప్రారంభించారు. ఓ ట్రావెల్ బస్సు హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్తోంది. మర్రిగూడ బైపాస్ వద్ద వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రోడ్డుపై అడ్డంగా పెట్టిన బారికేడ్లు తప్పించబోయి బస్సు పల్టీ కొట్టింది. ఈ సమయంలో 35 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. గాఢనిద్రలో ఉన్న ప్రయాణికులు బస్సు పల్టీకొట్టడంతో కేకలు పెట్టారు. ట్రాఫిక్ జామ్ అవగా.. పోలీసులు అక్కడికి చేరుకుని వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కవాతు..





**భువనగిరి:–నవభూమి:** విజయదశమి పురస్కరించుకొని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో భువనగిరిలో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు. తొలుత పురవీధుల్లో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివ భారతి తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి ఊసులమర్తి వాసు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. భావితరాలకు మన పండుగలు సంస్కృతి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విజయదశమి పర్వదినాన విశిష్టతను ఆయన వివరించారు. సనాతన ధర్మాన్ని పాటిస్తేనే మనకు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ శివకుమార్, ఆర్ఎస్ఎస్ పట్టణ కార్యవాహ ఏమికె శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. అన్నమాచార్య కీర్తనలు యాదాద్రి తిరుమల స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నమాచార్య కీర్తన ఆలాపన ఆదివారం సాయంత్రం జరిగింది. శ్రీవారి వైభవోత్సవ మండపంలోస్వరవాని స్వప్న స్వరాలు కార్యక్రమాన్ని కనువిందుగా నిర్వహించారు. చిరబోలు శ్రీవాణి, కుమారి పినిశెట్టి నవ్యశ్రీ కీర్తనలు ఆలపించారు.

# దక్కింది.. జలనిధి

**నల్గొండ –నవభూమి:** వరుణుడి కరుణతో జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిశాయి. వానాకాలం పంటలకు పూర్తి స్థాయిలో భరోసా లభించింది. భూగర్భజలాలు పైపైకి వచ్చి యాసంగికి లాభదాయకంగా మారాయి. జిల్లాలో ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. చెరువులు 80 శాతం వరకు నిండాయి. మరికొన్ని పూర్తిస్థాయిలో నిండి అలుగు పోయడంతో భూగర్భ జలం పైకి ఉబుకుతోంది. ప్రస్తుతం జిల్లా సగటు భూగర్భజలమట్టం 7.14 మీటర్ల పైన ఉంది. ఆగస్టు నెలతో పోలిస్తే 2.05 మీటర్లు పెరిగాయి. గుండ్లపల్లిలో తక్కువ లోతులో 2.26 మీటర్లు ఉండగా, చిట్యాలలో 11.50 మీటర్ల లోతులో నీళు న్నాయి. నీటిని వృథా చేయొద్దు..రేవతి, భూగర్భ జలశాఖ, డీడీ, నల్గొండ నీటిని పొదుపుగా వాడుకోవాలి. రైతులు యాసంగిలో పంట మార్పిడి చేయాలి. పెరిగిన భూగర్భజలాలను వృథా చేయకుండా అవసరం మేరకు వాడుకోవాలి. నీటిని ఒడిసి పట్టేందుకు రైతులు పొలాల్లో ఫారంపాండ్లు నిర్మించుకోవాలి. ఇళ్లలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి.



# యాదాద్రిలో లలితాదేవి అలంకరణ







**యాదగిరిగుట్ట:–నవభూమి:** యాదాద్రి క్షేత్రంలో అనుబంధంగా కొనసాగుతున్న శ్రీపర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా నాలుగవ రోజు శ్రీ లలితాదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం ప్రాతఃకాల పూజ అర్చనలు జరిపారు. పారాయణములు గాయత్రీ జపములు లలిత సహస్రనామార్చన మధ్యాహ్న పూజ నీరాజన మంత్రపుష్పములు నిర్వహించారు. సాయంకాలం శ్రీదేవి చతుషష్టి ఉపచార పూజ సహస్రనామార్చన నీరాజనం మంత్రపుష్పం చేపట్టారు. యాదాద్రిలో భక్తుల రద్దీ..వారాంతపు రోజైన ఆదివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి వచ్చిన భక్తులతో క్షేత్ర పరిసరాలు సందడి నింపుకున్నాయి. శ్రీస్వామి నిత్య కల్యాణం నిర్వహించే సమయానికి భక్తులరద్దీ పెరిగింది. మెట్ల దారిలోనూ భక్తుల రద్దీ నెలకొంది. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు..ఆలయంలో మొక్కు కళ్యాణములోఅధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు..దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతోంది. భక్తుల రద్దీ ఉండటంతో ప్రసాద విక్రయ శాల, శ్రీసత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరిణి, కారు పార్కింగ్, బస్ స్టాండ్ లో భక్తుల సందడి నెలకొంది.